క్లుప్తంగా

క్షీరారామలింగేశ్వరుని ఆలయంలో చండీహోమం

పాలకొల్లు సెంట్రల్: పంచారామక్షేత్రం శ్రీ క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాసం పౌర్ణమి సందర్భంగా చండీహోమం నిర్వహించారు. భమిడపాటి వెంకన్న బ్రహ్మత్వంలో నిర్వహించిన ఈ హోమంలో 15 మంది దంపతులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు స్వామి వారి శేషవస్త్రం, ప్రసాదాలు అందజేశారు. ఆలయ చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు, కార్యనిర్వహణాధికారి యాళ్ల సూర్యనారాయణ, ట్రస్ట్‌బోర్డు సభ్యులు అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

గోదావరికి పంచ హారతులు

పెనుగొండ: దక్షిణ కాశీగా పేరుగాంచిన సిద్ధాంతం కేదారీఘాట్‌లో వశిష్టా గోదావరికి మంగళవారం రాత్రి పంచ హారతులు ఇచ్చారు. హిందూ ధర్మపరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఏకముఖ, ద్విముఖ, చతుర్ధ, పంచమ, కుంభ, నక్షత్ర, కుంభ, సర్ప హారతులు గోదావరి మాతకు ఇచ్చారు.

మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడికి సత్కారం

పాలకొల్లు సెంట్రల్: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా, దళితుల అభివృద్ధి కోసం పీవీ రావు మాలమహానాడు కమిటీ నిరంతరం అలుపెరుగని పోరాటం చేస్తుందని పీవీ రావు మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు గుమ్మాపు సూర్యవరప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక గాంధీబొమ్మల సెంటర్ వద్ద ఈ నెల 17న హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమాన్ని ఢిల్లీలో విజయవంతం చేసినందుకుగాను పట్టణ నాయకులు గుమ్మాపును సన్మానించారు. కార్యక్రమంలో కొప్రపాటి వీరాస్వామి, పెదపాటి పెద్దిరాజు, వస్కా రాజగోపాల్, మైలాబత్తుల మైఖేల్‌రాజు పాల్గొన్నారు.

ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మధుకు అభినందనలు

నరసాపురం రూరల్: వైఎస్సార్ సీపీ ఎస్సీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించిన కాకిలేటి ఆనందకుమార్ (మధు)ను మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అభినందించారు. పలువురు ఎస్సీ నాయకులతో కలిసి మధు ఎమ్మెల్యే ప్రసాదరాజును పార్టీ కార్యాలయంలో కలిసి తనను గుర్తించి జిల్లా స్థాయి పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు బొక్కా రాధాకృష్ణ, చిట్టవరం సర్పంచ్ తాడి లక్ష్మణరావు, ఎంపీటీసీ సభ్యులు నక్కా లక్ష్మీనారాయణ, చిన్నం వెంకట్రావు ఉన్నారు.

తిరుమంజనం పీఠం సమర్పణ

నరసాపురం రూరల్: పట్టణంలోని శ్రీ ఆదికేశవ ఎంబర్‌మానార్ స్వామి వారి ఆలయానికి అహోబిలానికి చెందిన రంగావు గోష్టి (శిష్యబృందం) సుమారు రూ.1.70 లక్షలు విలువైన తిరుమంజనం పీఠాన్ని మంగళవారం సమర్పించారు. ఆలయ చైర్మన్ పుప్పాల ఆదినారాయణ, ఈవో చాగంటి సురేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాతలకు స్వామి దర్శనం ఏర్పాటు చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

అయోధ్య రాముని అక్షింతల వితరణ

పెనుగొండ: రామ జన్మభూమి తీర్థ క్షేత్ర బలరాముని అక్షింతలను పెనుగొండ మండలంలో మంగళవారం వితరణ ప్రారంభించారు. విశ్వహిందూ పరిసత్ ఏపీ మహిళా ప్రముఖ్ తొట్టెంపూడి సునీత ఆధ్వర్యంలో పెనుగొండ లింగాల వీధిలోని కోదండ రామాలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం సీతారాములకు అభిషేకాలు నిర్వహించారు.

'ఆడుదాం ఆంధ్ర'తో రాష్ట్రంలో క్రీడా విప్లవం

ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి



నరసాపురం: వైఎస్ కళాశాల గ్రౌండ్‌లో ఆడుదాం ఆంధ్ర పోటీలను ప్రారంభిస్తున్న ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు



పాలకొల్లు అర్బన్: ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు



పెనుమంట్ర: నెగ్గిపూడి జెడ్పీ ఉన్నత పాఠశాలలో పోటీలను ప్రారంభిస్తున్న నాయకులు, అధికారులు



పెనుగొండ: సిద్ధాంతంలో ఆడుదాం ఆంధ్రను ప్రారంభిస్తున్న దండు పద్మావతి



పోడూరు: కొమ్ముచిక్కాలలో పోటీలను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు

నరసాపురం: ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం రాష్ట్ర చరిత్రలో ఓ క్రీడా విప్లవమని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్ర క్రీడా సంబరాలను మంగళవారం ఆయన పట్టణంలోని వైఎస్ కళాశాలలో ఆర్డీఓ ఎంఏ అంబరీస్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముదునూరి మాట్లాడుతూ క్రీడలపై అభిరుచి ఉన్న యువత ఆశలు కల్లలు కాకూడదని, గ్రామీణ స్థాయి నుంచి క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంలో ఆడుదాం ఆంధ్ర క్రీడా సంబరాలను నిర్వహించాలని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయించారని చెప్పారు. వైఎస్ కళాశాల గ్రౌండ్‌లో క్రీడా సంబరాలు ఉత్సాహంగా ప్రారభమయ్యాయి. ముదునూరి ముందుగా రిబ్బన్ కట్ చేసి పోటీలు ప్రారంభించారు. ముదునూరితో పాటు, ఆర్డీఓ ఎంఏ అంబరీష్, మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావులు క్రికెట్, వాలీబాల్ ఆడి క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు. ముందుగా సచివాలయాల వారీగా గ్రౌండ్‌లో క్రీడాకారులు కవాతు నిర్వహించారు. అనంతరం క్రీడా ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న, కౌన్సిలర్లు వైకేఎస్, బర్రి జయరాజు, నఖినేటిపల్లి సురేష్, సోమరాజు దుర్గాభవానీ, కేసరి గంగరాజు, సిర్రా కాంతమ్మ, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు బూసరపు జయ, షేక్ బులిమస్తాన్, పప్పుల రామారావు, సీహెచ్ చినరెడ్డప్పధవేజీ, నేతల జయరాజు, చదలవాడ మెర్లిన్, ఆబోతు అర్చన్, పాలపర్తి బోస్.పతివాడ మార్కెండేయులు, మల్లాడి బుజ్జి పాల్గొన్నారు.

సీతారామపురంలో...

నరసాపురం రూరల్: క్రీడలు శారీరక దృఢత్వానికి ఎంతగానో దోహదపడతాయని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, ముదునూరి ప్రసాదరాజు అన్నారు. నరసాపురం మండలంలోని సీతారామపురం ఉన్నతపాఠశాల ఆవరణలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభిచారు. కార్యక్రమంలో అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ తిరుమాని నాగరాజు, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు బొక్కా రాధాకృష్ణ, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్‌నాయుడు, సర్పంచ్ దొండపాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రతిభను గుర్తించేందుకే...

పాలకొల్లు అర్బన్: ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. పాలకొల్లు పట్టణంలోని శ్రీ ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో పట్టణ సచివాలయ స్థాయి క్రీడా పోటీలను మంగళవారం గుడాల గోపి ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు ప్రైజ్‌మనీగా రూ.5 లక్షల నగదు ఇవ్వడం దేశ చరిత్రలో గొప్పవిషయంగా గుర్తించాలన్నారు. 47రోజుల పాటు గ్రామ గ్రామాన ఈ క్రీడా సంబరాలు నిర్వహించనున్నట్లు గోపి చెప్పారు. ఈ సందర్భంగా క్రికెట్ బ్యాటింగ్ చేసి పోటీలను ప్రారంభించి క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు. అలాగే వాలీబాల్, షటిల్, ఖోఖో, కబడ్డీ కోర్టులను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, మునిసిపల్ ప్రత్యేకాధికారి బీఎస్ నారాయణరెడ్డి, మునిసిపల్ కమిషనర్ బీవీఆర్ శేషాద్రి, ఎంఈఓ ఆర్ఎన్‌వీఎస్ గంగాధర శర్మ, వైఎస్సార్ సీపీ నాయకులు సాలా నరసయ్య, పెదపాటి పెద్దిరాజు, మద్దా చంద్రకళ, కర్రా జయసరిత, పెచ్చెట్టి కృష్ణాజీ, రావి నాగేశ్వరరావు, జోగాడ ఉమామహేశ్వరరావు, జోగి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

లంకలకోడేరులో....

గ్రామీణ యువతను ప్రతిభాంతులైన క్రీడాకారులుగా తీర్చిదిద్దడం కోసం క్రీడా మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ చిట్టూరి కనకలక్ష్మి అన్నారు. లంకలకోడేరు జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను ఎంపీపీ ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు నడపన గోవిందరాజుల నాయుడు, వైస్ ఎంపీపీ యన్నాబత్తుల నాగేశ్వరరావు, సర్పంచ్ చొప్పల రజని, ఎంపీడీఓ సంగాని వెంకటేశ్వరావు, ఎంఈవో గుమ్మళ్ల వీరాస్వామి, పార్టీ మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు. ఆగర్రు,ఆగర్తిపాలెం సచివాలయ పరిధిలో నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను వైఎస్సార్ సీపీ మండల గౌరవాధ్యక్షుడు ఎం.మైఖేల్‌రాజు ప్రారంభించారు. దిగమర్రు కొత్తపేట సచివాలయ పరిధిలో నిర్వహించిన పోటీల్లో గ్రామ సర్పంచ్ కవురు భారతి ప్రారంభించారు.

పెనుమంట్రలో..

పెనుమంట్ర: పెనుమంట్ర మండలంలోని వివిధ గ్రామాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ఆవరణలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం మంగళవారం ప్రారంభమయ్యాయి. ఎస్.ఇల్లిందలపర్రు యూపీ పాఠశాలలో ఎంపీపీ కర్రి వెంకటనారాయణరెడ్డి ప్రారంభించగా, నెగ్గిపూడిలో శ్రీవేణుగోపాల ఉన్నత పాఠశాలలో జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి క్రీడా పోటీలను ప్రారంభించారు. పాలమూరులో జెడ్పీ ఉన్నత పాఠశాలలో గ్రామ సర్పంచ్ కాకర రాజేశ్వరరావు, ఓడూరులో సర్పంచ్ బొర్రా రవికుమార్ క్రీడాపోటీలను ప్రారంభించగా పెనుమంట్ర, జుత్తిగ, మాముడూరు, ఆలమూరు జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో కూడా ఈక్రీడాపోటీలు ప్రారంభమయ్యాయి. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ పద్మజ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గూడూరి దేవేంద్రుడు, సొసైటీ అధ్యక్షుడు దాట్ల గోపాలకృష్ణంరాజు, మార్టేరు, నెగ్గిపూడి సర్పంచ్‌లు మట్టా కుమారిరాము, పెచ్చెట్టి ధనలక్ష్మి, ఉపసర్పంచ్ కర్రి వేణుబాబు, పాలమూరు ఉపసర్పంచ్ కలిదిండి దినేష్‌రాజు, బహుజన కులాల నాయకుడు చింతపల్లి గురు ప్రసాద్, వైఎస్సార్‌సీపీ నాయకులు సత్తి విష్ణుకుమార్‌రెడ్డి, సత్తి వెంకటరెడ్డి, బాస్కెట్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కర్రి కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర చరిత్రాత్మకం

పెనుగొండ: యువతను ప్రోత్సహించే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఆడుదాం ఆంధ్ర చరిత్రాత్మకమని పెనుగొండ మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షురాలు దండు పద్మావతి అన్నారు. మంగళవారం పెనుగొండ మండలంలో పెనుగొండలోని ఎస్వీకేపీ కళాశాలలోనూ, సిద్ధాంతం, వడలి, దేవల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వైస్ ఎంపీపీ పాలపర్తి సుబ్రహ్మణ్యం, సర్పంచ్‌లు చింతపల్లి గనిరాజు(చంటి), కడలి బేబీ అన్నపూర్ణ, నల్లారి సత్యనారాయణ, మాకినీడి కోట సత్యనారాయణ, కాసాని విజయలక్ష్మీ, ఎంపీటీసీలు చిన్నం ఏడుకొండలు, గుత్తుల సత్యవతి, రెడ్డి గణేశ్వరరావు, చిటికెన గంగా భవానీ బాబీ, సాకా సుబ్రహ్మణ్యం, తహసీల్దారు ఎన్ గురుమూర్తి రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస దొర పాల్గొన్నారు.

పెనుగొండలో ఫ్లెక్సీల వివాదం

పెనుగొండ ఎస్వీకేపీ కళాశాల వద్ద నిర్వహించిన ఆడుదాం ఆంధ్రలో వివాదం నెలకొంది. ఆడుదాం ఆంధ్రకు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల్లో స్థానిక శాసన సభ్యుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు, ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యులను అవమానించే విధంగా ఏర్పాటు చేశారంటూ ఎంపీటీసీ సభ్యులు, స్థానిక నాయకులు, ఇతర ప్రజా ప్రతినిధులు కార్యక్రమానికి హాజరుకాలేదు. దీంతో పాటు ఉన్నతాధికారుల ఫిర్యాదు చేశారు.

ఆచంట మండలంలో

మండలంలో ఆడుదాం ఆంధ్రను కోలాహలంగా ప్రారంభించారు. ఆచంటలో కోట సరోజినీ వెంకటేశ్వరరావు,శేషమ్మ చెరువు సర్పంచ్ జక్కంశెట్టి వెంకటేశ్వరరావు, వల్లూరులో ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య, పెదమల్లంలో ఆచంట మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, సర్పంచ్ దిరిశాల విజయలక్ష్మీలు ప్రారంభించారు. కార్యక్రమంలో బొరుసు రాంబాబు, పోలిశెట్టి వనమరాజ, పెచ్చెట్టి సత్యనారాయణ, జక్కంశెట్టి శివ, నెక్కంటి రామలింగేశ్వరరావు, నల్లారి భరత్, అడ్డాల పండు తదితరులు పాల్గొన్నారు.

పోడూరులో..

పోడూరు: శారీరక, మానసిక ఆరోగ్యం పెంపొందుతుందని జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు అన్నారు. కొమ్ముచిక్కాల జెడ్పీహైస్కూలు ప్రాంగణంలో మంగళవారం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని 'ఆడుదాం..ఆంధ్ర' క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ సభ్యుడు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను ప్రోత్సహించే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి దేశంలోనే అతిపెద్ద క్రీడా సంబరానికి శ్రీకారం చుట్టారన్నారు. పోడూరులో క్రీడాపోటీల ప్రారంభం కార్యక్రమంలో ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పోడూరు, పండితవిల్లూరు, కవిటం, గుమ్ములూరు, జిన్నూరు, వేడంగి, పెనుమదం జెడ్పీహైస్కూళ్లలో ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీలను ఘనంగా ప్రారంభించారు. ఎంపీడీఓ డి.సుహాసిని, ఈఓపీఆర్‌డీ ఎం.బలరామరాజు పోటీలను పర్యవేక్షించారు.

పండుగలా ఆడుదాం ఆంధ్ర

మొగల్తూరు: ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల్లో లక్షలాది మంది విద్యార్థులను భాగస్వాములు చేసే బృహత్తర కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శ్రీకారంచుట్టారని చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు తెలిపారు. మంగళవారం మొగల్తూరులోని పెన్మెత్స రంగరాజు ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగకు ముందే క్రీడా సంబరాల సందడి మొదలైందని, మొగల్తూరు మండలంలో ఏడు ప్రాంతాలలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ఈ సందర్భంగా కాసేపు షటిల్ బ్యాడ్మింటన్ ఆడి క్రీడాకారుల్లోను పార్టీ నాయకుల్లోను ఉత్తేజం కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ పడవల మేరీ, వైస్ ఎంపీపీలు కైలా సుబ్బారావు,కవురు సీతామహలక్ష్మి,నాయకులు కర్రి ఏసుబాబు, ఉపసర్పంచ్ బోణం నర్సింహరావు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ తిరుమాని నాగరాజు, మోటుపల్లి రాంబాబ్కరరవు తన్నీడి గిరి, పడవల సత్యనారాయణ,కుక్కల కృష్ణ మోహన్, రేవు రాంబాబు, రేవు నారాయణ మూర్తి, అనంత సుబ్రమణ్యం,దూసనపూడి దొరబాబు, పడవల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వంగవీటి మోహనరంగాకు ఘన నివాళి



నరసాపురం: రంగా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు



పాలకొల్లు అర్బన్: మారుతి థియేటర్ సెంటర్‌లో వంగవీటి మోహనరంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

నరసాపురం: వంగవీటి మోహనరంగా కేవలం కాపుజాతి నాయకుడు మాత్రమే కాదని ఆయన జీవితాంతం పీడిత వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడ్డారని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మంగళవారం పార్కు రోడ్డులోని మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద మోహనరంగా 35వ వర్ధంతి కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ కాపు విభాగం నేత చిట్టూరి కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ముదునూరి ముందుగా రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రంగా సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, అగ్నికుల క్షత్రియ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ తిరుమాని నాగరాజు, షేక్ బులిమస్తాన్, పార్టీ కాపుసంఘం నేతలు చాగంటి సత్యనారాయణ, కేసరి గంగరాజు, అడబాల అయ్యప్పనాయుడు, పోలిశెట్టి గోపీనాథ్, నక్కా లక్ష్మీనారాయణ, నడపన చిన్నా, నిప్పులేటి సత్యనారాయణ, శిరిగినీడి వెంకన్న, ఉంగరాల రమేష్, రాయి బ్రహ్మాజీ, పార్టీ పట్టణ అధ్యకుడు భూసరపు జయ, సీహెచ్ చిన రెడ్డప్పధవేజీ, తెన్నేటి గిరి పాల్గొన్నారు.

పెనుగొండలో..

పెనుగొండ: వంగవీటి మోహన రంగా వర్ధంతి సందర్భంగా కాపు యువజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం 35వ వర్ధంతి సందర్భంగా పెనుగొండ, సిద్ధాంతం, ఆచంటల్లోని రంగా విగ్రహాలకు పూల మాల వేసి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాలకు రంగా చేసిన సేవలను కొనియాడారు. సిద్ధాంతంలో శ్రీకృష్ణ దేవరాయ తెలగ యువజన సంఘం, పెనుగొండలో పెనుగొండ, చెరకువాడ కాపు యువజన సంఘం, ఆచంట కాపుల పాలెంలోనూ ఘనంగా నిర్వహించారు.

దళిత, బహుజనుల ఆత్మబంధువు వంగవీటి రంగా

పాలకొల్లు అర్బన్: దళిత, బహుజనుల ఆత్మబంధువు దివంగత వంగవీటి మోహనరంగా అని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) గుర్తు చేశారు. పట్టణంలోని మారుతి థియేటర్ సెంటర్‌లో దివంగత వంగవీటి మోహనరంగా 35వ వర్ధంతి సందర్భంగా మంగళవారం రంగా అభిమానుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గుడాల గోపి పాల్గొని రంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దళిత, బహుజనుల ఇంటి స్థలాల కోసం అప్పటి టీడీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న రంగను దారుణంగా హత్య చేశారని గుర్తు చేశారు. రంగా అభిమాని మండెల రజని ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విగ్రహదాత, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, జడ్పీటీసీ నడపన గోవిందరాజుల నాయుడు, మాజీ ఎంపీ చేగొండి వెంకట హరరామజోగయ్య, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న, చేగొండి సూర్యప్రకాష్, వంగా నరసింహరావు, ముచ్చర్ల శ్రీరామ్, చినిమిల్లి గణపతిరావు, ముచ్చర్ల సంజయ్, రావూరి సుధ, కుంచిలపల్లి వినిస్ట‌న్‌బాబు, యర్రంశెట్టి వెంకటరత్నం, గాది ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



ఓటింగ్ యంత్రాలపై అవగాహన



పాలకొల్లు సెంట్రల్: ఈవీఎంలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

పాలకొల్లు సెంట్రల్: ప్రతి పౌరుడూ ఓటింగ్ యంత్రాలపై అవగాహన కలిగి ఉండాలని మునిసిపల్ స్పెషల్ ఆఫీసర్ వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో ఓటర్లకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వినియోగంపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ బిఆర్ఎస్ శేషాద్రి, సీనియర్ అసిస్టెంట్ పీఎస్ఎస్ఆర్ ఆంజనేయులు, ఏఈ సతీష్, సీఎంఎం రత్నాకర్ పాల్గొన్నారు.

పెనుగొండలో..

పెనుగొండ: ఈవీఎంలపై పెనుగొండ ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం అవగాహన కల్పించారు. పలు పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా క్రిస్మస్ వేడుకలు



ఇలపర్రులో మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: సమాజానికి శాంతి మార్గాన్ని ఏసు చూపారని మాజీ మంత్రి వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. సోమవారం రాత్రి ఇలపర్రులోని సెయింట్ పాల్స్ లూథరన్ చర్చి లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. గురు మండల అధ్యక్షుడు, ఆచంట చిన పేట ప్యారిస్ పాస్టర్ పినిపే ప్రవర్తన కుమార్, సంఘ సీఆర్ పెదపాటి మదన్‌కుమార్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఛాంబర్ మండల అధ్యక్షురాలు దండు పద్మావతి, ఎంపీటీసీ పడపట్ల పద్మనాగేశ్వరి మధు, వైఎస్సార్ సీపీ మండల ఉపాధ్యక్షుడు పులిదిండి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

నీరుల్లిపాలెంలో

ఆచంట మండలం వల్లూరు శివారు నీరుల్లిపాలెంలో జరిగి క్రిస్మస్ వేడుకల్లో ఎస్సీ కమీషన్ సభ్యుడు చెల్లెం ఆనందప్రకాష్ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పాస్టర్ దొడ్డిపట్ల పారీస్, ఇ.వినోద్ కుమార్, సీఆర్ గొల్ల క్రాంతి కుమార్ పాల్గొన్నారు.